PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 58 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు మంగళవారం 02 జూన్ 2026 వెల -3 పేజీలు -8

## డీఎస్సీ పై రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు

**కలెక్టరేట్ల వద్ద వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆందోళన- పేపర్ లీక్, స్పోర్ట్స్ కోటాలో పోస్టులు అమ్ముకోవడంపై ఆగ్రహం- స్కామ్‌పై సీబీఐ విచారణ, లోకేష్ రాజీనామాకు డిమాండ్**

తాడేపల్లి:

తొలి సంతకం అంటూ నానా హడావిడి చేసి చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ ‑ 2025లో అంతులేని అక్రమాలు చోటు చేసుకోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. వైయస్ఆర్‌సీపీయువజన విభాగం పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ల వద్ద ఆందోళనకు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత తరలి వచ్చారు. డీఎస్సీ ‑ 2025 పరీక్ష నిర్వహించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన యువత, ప్రభుత్వ తీరును ఎండగట్టారు. స్పోర్ట్స్ కోటా టీచర్ పోస్టుల భర్తీలో ఇష్టానుసారం నియమావళి మార్చడమే కాకుండా, కేవలం ఈ పరీక్ష కోసమే జీఓలు జారీ చేసి, ఈ వెంటనే రద్దు చేయడం, ఏనాడూ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టని వారు కూడా శాప్ నుంచి సర్టిఫికెట్లు తీసుకు రావడం, అర్హులైన వారందరినీ కాదని, డబ్బులిచ్చిన వారికే ఉద్యోగాలు ఇచ్చారని యువత ఆరోపించారు. మొత్తం ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని, డీఎస్సీ ‑ 2025లో స్కామ్‌కు బాధ్యత వహిస్తూ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని నిరుద్యోగ యువత డిమాండ్ చేశారు.

# మీటింగ్ ల నుంచి జనం వెళ్లిపోకుండా కందకాలు తవ్వారు: చామవరం సభలో చంద్రబాబు

## తుని నియోజకవర్గం చామవరంలో 'పేదల సేవలో' సభ

**గత ప్రభుత్వంపై విరుచుకుపడిన సీఎం చంద్రబాబు**

నాడు భయానక వాతావరణం ఉండేదని విమర్శలు

బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేదని వ్యాఖ్యలు

**విధ్వంసకర పాలన నుంచి జూన్ 4వ తేదీన ఓటుతో విముక్తి కల్పించారని వెల్లడి**

అది చరిత్రలో నిలిచిపోయే రోజన్న చంద్రబాబు

తుని




2

## దశాబ్దాల కల సాకారం.. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారం.. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలో ఘనంగా సంబరాలు

_విశాఖ




2

## టీడీపీ కార్యకర్తలను వేధించిన సీఐపై వేటు తప్పదు: మంత్రి అనిత

పాయకరావుపేట సీఐ శంకర్ రావుపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరిక

సీఐ గతంలో టీడీపీ కార్యకర్తలను వేధించారని ఆరోపణలు

కార్యకర్తలు ఉంటేనే పార్టీ ఉంటుందని వ్యాఖ్య

వివాదాస్పద అధికారి నియామకంపై వెల్లువెత్తిన విమర్శలు



పాయకరావుపేట

పాయకరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సాకేటి శంకర్ రావుపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని 2

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాం

ఎటువంటి రాజకీయ జోక్యం, మధ్యవర్తుల ప్రమేయం, అక్రమాలకు అవకాశం లేదు

నిబంధనల ప్రకారమే అర్హులైన క్రీడాకారులకు నియామకాలు

తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్




2

అమరావతి, జూన్ 1:

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామక ప్రక్రియను పూర్తిస్థాయి

# పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

## తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ

పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు

ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం


నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న

కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ

తెలంగాణ

తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని 2








## ఎందుకు ఈ నిర్లక్ష్యం?: రేవంత్ ప్రభుత్వానికి రాంచందర్ రావు ప్రశ్న

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందన్న రాంచందర్ రావు

ధాన్యం పేరుకుపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన

బీజేపీ ఆందోళనలతో ప్రభుత్వం కొంత కదిలిందని వ్యాఖ్య

తెలంగాణ



తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

"చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు. 2

## మీటింగ్ ల నుంచి జనం వెళ్లిపోకుండా కందకాలు తవ్వారు: చామవరం సభలో చంద్రబాబు

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భయానక వాతావరణం ఉండేదని, బహిరంగ సభలకు వచ్చిన ప్రజలు మధ్యలో వెళ్లిపోకుండా అడ్డుకోవడానికి ఏకంగా కందకాలు తవ్వి, ఫెన్సింగ్‌లు వేసి నిర్బంధించే దుస్థితి ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేదని వ్యాఖ్యానించారు. అలాంటి విధ్వంసకర పాలన నుంచి జూన్ 4వ తేదీన ప్రజలు తమ ఓటుతో రాష్ట్రానికి విముక్తి కల్పించారని, ఆ రోజు చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పాలకులు బటన్ నొక్కి పైశాచిక ఆనందం పొందేవారని, ప్రజల కష్టసుఖాలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రజలతో మమేకమవుతూ, నేరుగా వారి వద్దకే వెళ్లి సేవలు అందిస్తోందని స్పష్టం చేశారు.

పేదలే తొలి ప్రాధాన్యం - పెంచిన పింఛన్లే నిదర్శనం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే పేదల కోసం పనిచేస్తోందని, దానికి పెంచిన పింఛన్లే నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి తొలి నెల నుంచే పింఛన్లను పెంచి అందిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4,000 చేశామని, దివ్యాంగులకు రూ.6,000కు పెంచామని గుర్తు చేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి ఆరోగ్య పింఛన్లను రూ.10,000, రూ.15,000కు పెంచామని వివరించారు.

2024 జూలై నుంచి ఇప్పటివరకు పింఛన్ల రూపంలో రూ.65,887 కోట్లు అందించామని, ఏడాదికి ఈ ఒక్క పథకం కోసమే దాదాపు రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల రాష్ట్రవ్యాప్తంగా 62.34 లక్షల మందికి రూ.2,729 కోట్లు పంపిణీ చేస్తున్నామని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదని అన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి

పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే తన కల అని చంద్రబాబు అన్నారు. కేవలం పింఛన్లే కాకుండా 'తల్లికి వందనం', 'స్త్రీశక్తి', 'అన్నదాత సుఖీభవ' వంటి అనేక పథకాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

గడిచిన 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, తద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వంటివి యువతకు ఉపాధి మార్గాలు చూపుతాయని అన్నారు.

విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పాఠశాలల్లో పాఠ్యాంశాలు మారుస్తున్నామని, నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఖరీదైన వైద్యం కోసం ప్రజలు అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తీసుకువస్తున్నామని ప్రకటించారు.

'సంజీవని' పేరుతో ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తామని తెలిపారు. డాక్టర్ అపాయింట్‌మెంట్లు, ఆరోగ్య సందేహాల నివృత్తి కోసం 'ఏఐ డాక్టర్' సేవలను కూడా అందుబాటులోకి తెస్తామని వివరించారు. రాష్ట్రాన్ని 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రాంతీయ అభివృద్ధి.. పోలవరం పూర్తి

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి ఉమ్మడి తూర్పు గోదావరి వరకు విశాఖ రీజియన్‌గా, పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకు అమరావతి రీజియన్‌గా, తిరుపతి కేంద్రంగా రాయలసీమ రీజియన్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

2027లో గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని, ఆ లోపే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులను జూలై నాటికి పూర్తి చేసి నీరందిస్తామని చెప్పారు. మత్స్యకారుల కోసం రూ.240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లను సబ్సిడీపై అందిస్తామని, అమినాబాద్ ఫిషింగ్ హార్బర్ కోసం రూ.80 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.

సుపరిపాలనే ధ్యేయం.. కలిసికట్టుగా ముందుకి

ప్రజలకు నాణ్యమైన పౌరసేవలు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే 'వాట్సప్ గవర్నెన్స్' ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని చెప్పారు. '2047 స్వర్ణాంధ్ర విజన్'తో రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పునరుద్ఘాటించారు. ఈ యజ్ఞంలో మిత్రుడు పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీలతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కాకినాడ జిల్లాలో పౌరసేవలు సంతృప్తికరంగా అందించిన ప్రభుత్వ యంత్రాంగాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## టీడీపీ కార్యకర్తలను వేధించిన సీఐపై వేటు తప్పదు: మంత్రి అనిత

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సీఐ శంకర్ రావు వ్యవహారశైలి, గతంలో ఆయనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఓ పత్రికలో వచ్చిన కథనంపై ఆమె స్పందించారు. సోమవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ విషయం వెల్లడించారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ సీఐగా శంకర్ రావు పనిచేశారని, ఆ సమయంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, తీవ్రంగా వేధించారని జూన్ 1న 'ఈనాడు' పత్రికలో కథనం ప్రచురితమైంది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వంటి నేతలను కూడా ఆయన లక్ష్యంగా చేసుకున్నారని ఆ కథనంలో ఆరోపించారు. ఇంతటి వివాదాస్పద నేపథ్యం ఉన్న అధికారిని హోంమంత్రి సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో నియమించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

ఈ విమర్శలపై మంత్రి అనిత స్పందిస్తూ ఆ సీఐ వల్ల పలాస ప్రాంత కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులపై తనకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. "కార్యకర్తలు ఉంటేనే పార్టీ ఉంటుంది. వారిని గౌరవించుకోవడం నా ప్రథమ కర్తవ్యం. కార్యకర్తల వల్లే నేను నా నియోజకవర్గంలో పనిచేయగలుగుతున్నా" అని ఆమె అన్నారు. అధికారుల గత చరిత్రపై కొన్నిసార్లు ముందస్తు సమాచారం ఉండకపోయినా, ఈ విషయంలో మాత్రం కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. మే 2న పాయకరావుపేట సీఐగా శంకర్ రావు బాధ్యతలు చేపట్టడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాం

పారదర్శకతతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిర్వహించినట్లు రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో ప్రతి దశను సాంకేతిక ఆధారిత ఆన్‌లైన్ విధానంలో నిర్వహించామని, అభ్యర్థులు దరఖాస్తు సమర్పణ నుంచి పోస్టు ఎంపిక వరకు ఎటువంటి వ్యక్తిగత సంప్రదింపులు లేకుండానే ప్రక్రియ పూర్తయిందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో శాప్ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ భరణితో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల కొన్ని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వచ్చిన వార్తలు, సందేహాల నేపథ్యంలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరియు అభ్యర్థులకు వాస్తవ పరిస్థితులను స్పష్టంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

2024 నూతన క్రీడా విధానం ▪ క్రీడాకారులకు విస్తృత ప్రోత్సాహం

రాష్ట్ర విభజన అనంతరం 2017లో అమలులోకి వచ్చిన క్రీడా విధానం 2022 వరకు కొనసాగిందని, అనంతరం రెండేళ్ల పాటు స్పోర్ట్స్ పాలసీ లేకపోయిన నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం 2024 డిసెంబర్‌లో జి.ఓ. నెం.18 ద్వారా సమగ్ర నూతన క్రీడా విధానాన్ని అమలు చేసిందని తెలిపారు. "హజూశీతీం టశీతీ −ూశ్రీశ్రీ" లక్ష్యంతో యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, మహిళా మరియు పారాస్పోర్ట్స్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించడం, ప్రపంచస్థాయి క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, ప్రతిభావంతుల గుర్తింపు, అంతర్జాతీయ స్థాయి ప్రోత్సాహకాలు మరియు ఉద్యోగావకాశాల విస్తరణ వంటి అంశాలను ఈ విధానంలో పొందుపరిచినట్లు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖలు, పీఎస్‌యూలు, స్థానిక సంస్థల్లో క్రీడాకారులకు కల్పిస్తున్న రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచడం ఈ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానంలో కీలక నిర్ణయమని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగానే 65 క్రీడా విభాగాలకు గుర్తింపు

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఎంపికల్లో గుర్తించిన 65 క్రీడా విభాగాలు రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా నిర్ణయించినవి కాదని, భారత ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్ల మంత్రిత్వ శాఖ 2024 మార్చి 4న జారీ చేసిన అధికారిక మార్గదర్శకాల ప్రకారమే గుర్తించబడినవని తెలిపారు. ఈ క్రీడా విభాగాలను జుఛవస్త్రశీతీఎ−ూ, జుఛవస్త్రశీతీఎ−దీగా విభజించి, ప్రాధాన్యత క్రమంలో అభ్యర్థుల ఎంపిక చేపట్టినట్లు వెల్లడించారు.

## పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

పార్టీ వర్గాలు ఆరోపించాయి.

వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## దశాబ్దాల కల సాకారం.. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల చిరకాల స్వప్నం ఎట్టకేలకు సాకారమైంది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దేశ 18వ రైల్వే జోన్ 'దక్షిణ కోస్తా రైల్వే' (రాజశీ=) సోమవారం అధికారికంగా తన కార్యకలాపాలను ప్రారంభించింది. ప్రత్యేక రైల్వే పరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు నెరవేరాయి. ఈ చరిత్రాత్మక పరిణామంతో ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక కొత్త శకానికి నాంది పలికినట్లయింది.

కొత్త జోన్ స్వరూపం ఇదీ..

దక్షిణ మధ్య రైల్వే (రాజ=) మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వే (జుజశీ=) జోన్లలోని కొన్ని భాగాలను పునర్వ్యవస్థీకరించి ఈ కొత్త జోన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు ఉన్నాయి. మొత్తం 385 రైల్వే స్టేషన్లతో విస్తరించి ఉన్న ఈ జోన్‌లో 62,000 మంది సిబ్బంది పనిచేయనున్నారు. వార్షికంగా సుమారు రూ.15,500 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. సాధారణ రోజుల్లో 500 ప్యాసింజర్ రైళ్లు, 800 గూడ్స్ రైళ్లను నడపనుంది. విశాఖపట్నం, గంగవరం, కృష్ణపట్నం, కాకినాడ, త్వరలో రానున్న మూలపేట పోర్టులను అనుసంధానించడం ద్వారా ఈ జోన్ సరుకు రవాణా, మల్టీమోడల్ లాజిస్టిక్స్‌కు ఊతమివ్వనుంది.

సంబరాల్లో నేతలు, ప్రజలు

కొత్త రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ప్రజలు, రాజకీయ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం శ్రీకాకుళం జిల్లాలోని పలు రైల్వే స్టేషన్లను స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించి, ప్రజల ఆనందంలో పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులకు ఒక భావోద్వేగపూరితమైన, చిరకాల కల నెరవేరిన చారిత్రక ఘట్టం" అని తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. ఇచ్ఛాపురం సమీపంలో ఏర్పాటు చేసిన స్వాగత ఫలకాన్ని చూసినప్పుడు కలిగిన ఆనందం మాటల్లో చెప్పలేనిదని, ఈ మైలురాయికి గుర్తుగా మొక్కలు నాటినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఈ జోన్ ఉత్తరాంధ్ర రవాణా ముఖచిత్రాన్ని మారుస్తుందని, కొత్త ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సుదీర్ఘ పోరాట చరిత్ర

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ 1980ల నుంచే బలంగా వినిపిస్తోంది. ఈ పోరాటంలో తాను విద్యార్థి దశ నుంచే పాల్గొన్నానని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ గుర్తుచేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, "దక్షిణ మధ్య రైల్వే ఏర్పడినప్పుడు తెలుగు మాట్లాడే ప్రాంతాలను చెన్నై కేంద్రంగా ఉన్న దక్షిణ రైల్వే నుంచి మార్చారు. కానీ, వ్యూహాత్మకంగా కీలకమైన వాల్తేరు డివిజన్‌ను కోల్‌కతా కేంద్రంగా ఉన్న సౌత్ ఈస్టర్న్ రైల్వే

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందన్న రాంచందర్ రావు

ధాన్యం తరలింపులో జరుగుతున్న జాప్యంపై బీజేపీ చేసిన ఆందోళనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. బీజేపీ నిరంతరాయంగా చేసిన నిరసనలు, పోరాటాల వల్లే ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాల్సి వచ్చిందని అన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అంతో ఇంతో కదిలిందని చెప్పారు. రైతుల వద్ద మిగిలి ఉన్న ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇదే సమావేశంలో రేపు (జూన్ 2న) ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీతో పాటు పలువురు కేంద్ర సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

## ఎయిర్‌ట్రంక్‌కు ఆహ్వానం.. విశాఖలో మరో భారీ పెట్టుబడిపై లోకేష్ ఫోకస్

వేగంగా ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా ఆవిర్భవిస్తోంది. ఇప్పటికే గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీకనెక్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అన్ని విధాలా అనుకూలమైన నగరం. ఇక్కడ 6 గిగావాట్ల డేటా సెంటర్లను నెలకొల్పాలన్నది మా లక్ష్యం. మల్టీ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై మేం ప్రత్యేక దృష్టి సారించాం" అని వివరించారు.

భారతదేశంలో మరే ఇతర ప్రాంతంలో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు ఏపీలో అందుబాటులో ఉన్నాయని, డేటా సెంటర్లకు అవసరమైన నిరంతర విద్యుత్ కోసం పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు కూడా సిద్ధంగా ఉన్నాయని లోకేష్ తెలిపారు.

ఎయిర్‌ట్రంక్‌ను ఏపీకి తీసుకురావాలన్న ప్రయత్నాలు గత కొంతకాలంగా జరుగుతున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తొలిసారి రాబిన్ ఖుదాతో సమావేశమై ఏపీ దార్శనికతను వివరించారు. ఆ తర్వాత ఎయిర్‌ట్రంక్ బృందం, ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. అయితే, భారత్‌లో

## సినిమా

# ఇది ప్రీ రిలీజ్ ఈవెంట్ లా లేదు... 'పెద్ది' సక్సెస్ మీట్‌లా ఉంది: విజయవాడలో రామ్ చరణ్

**విజయవాడలో అట్టహాసంగా జరిగిన 'పెద్ది' ప్రీ రిలీజ్ వేడుక**

**పదేళ్లకొకసారి వచ్చే కథ 'పెద్ది' అని రామ్ చరణ్ అభివర్ణన**

**అభిమానుల కోసమే సినిమాలు చేస్తున్నా, అవసరమైతే రక్తం చిందిస్తా అన్న చరణ్**


**దర్శకుడు బుచ్చిబాబు భవిష్యత్తులో దేశంలోనే టాప్ డైరెక్టర్‌గా నిలుస్తారని జోస్యం**

**హీరోయిన్ జాన్వీ కపూర్‌పై ప్రశంసలు, శ్రీదేవి కంటే పెద్ద స్టార్ అవ్వాలని ఆకాంక్ష**

**సినిమా కమర్షియల్ కాదు, ఎమోషనల్ డ్రామా అని స్పష్టం చేసిన బుచ్చిబాబు**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, యువ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో రూపుదిద్దుకుంటున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'. రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక సోమవారం విజయవాడలో అశేష జనవాహిని మధ్య అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో రామ్ చరణ్ మాట్లాడుతూ భావోద్వేగ ప్రసంగంతో అభిమానులను ఉత్తేజపరిచారు.





విజయవాడలో ఈ వేడుక ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లా కాకుండా, సక్సెస్ మీట్‌లా ఉందని చరణ్ వ్యాఖ్యానించారు. అభిమానుల ఉత్సాహం, ప్రేమ చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. "విజయవాడ మాకు అదృష్ట నగరం. నాన్నగారి పలు చిత్రాల బ్లాక్‌బస్టర్ల వేడుకలు ఇక్కడే జరిగాయి. ఆ సెంటిమెంట్‌ను, లక్‌ను మాతో తీసుకెళ్దామని ఇక్కడికి వచ్చాం" అని చరణ్ పేర్కొన్నారు. ఇంత వేడిలోనూ గంటల తరబడి ఎదురుచూసిన అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

'పెద్ది' కథ గురించి మాట్లాడుతూ, "ఒక నటుడిగా ఎన్నో కథలు వింటాం. కొన్ని నచ్చుతాయి, కొన్ని ఆశ్చర్యపరుస్తాయి. కానీ 'పెద్ది' కథ విన్నప్పుడు నా గుండెకు హత్తుకుపోయింది. ఇది పదేళ్లకొకసారి వచ్చే అద్భుతమైన కథ. ఈ కథ నా సినీ ప్రయాణంలో దొరికినందుకు దర్శకుడు బుచ్చిబాబు గురువుగారైన సుకుమార్ గారికి కృతజ్ఞతలు. నా సినిమా లైబ్రరీలో ఇది చిరకాలం నిలిచిపోయే చిత్రమవుతుంది" అని అన్నారు.

ఇది ఎగిసిపడే మనిషి కథ కాదని, కింద పడిపోయిన వాడు తిరిగి ఎలా లేచి నిలబడ్డాడో చెప్పే కథ అని వివరించారు. ఈ సినిమా కోసం కష్టపడలేదని, ఎంతో ఇష్టంగా, ప్రేమతో పనిచేశామని స్పష్టం చేశారు. "మగధీర, రంగస్థలం, ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత మళ్లీ ప్రతిరోజూ ఎప్పుడెప్పుడు షూటింగ్‌కు వెళ్లాలా అనిపించిన సినిమా 'పెద్ది'" అని చరణ్ తెలిపారు.

దర్శకుడు బుచ్చిబాబుపై రామ్ చరణ్ ప్రశంసల వర్షం కురిపించారు. "బుచ్చిబాబు కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. అతని ఆలోచనా విధానం అద్భుతం. రాసిపెట్టుకోండి, భవిష్యత్తులో ఇండియాలోని టాప్-3, టాప్-4 డైరెక్టర్లలో బుచ్చిబాబు పేరు కచ్చితంగా ఉంటుంది," అని జోస్యం చెప్పారు. అభిమానుల ప్రోత్సాహం, అండ లేకపోతే ఇంత కష్టమైన సినిమాలు చేసేవాళ్లం కాదని అన్నారు.

"మీకోసమే ఈ సినిమాలు. చేతులు విరగ్గొట్టుకోవడమే కాదు, అవసరమైతే రక్తం చిందించైనా మిమ్మల్ని అలరిస్తాను. చిరంజీవి గారికి కొడుకుగా, కల్యాణ్ బాబాయ్‌కి అబ్బాయిగా పుట్టిన నాకు సినిమా తప్ప ఇంకేమీ తెలియదు. నేను చనిపోయే వరకు మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తూనే ఉంటాను. ఇది రాసి పెట్టుకోండి" అంటూ అభిమానులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు వేదిక దద్దరిల్లింది.

ఈ సందర్భంగా చిత్రబృందానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్‌ను 'పెద్ది' చిత్రానికి అతిపెద్ద స్తంభం అని అభివర్ణించారు. సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్ల, ఎడిటర్ నవీన్ నూలీల పనితనాన్ని కొనియాడారు. నిర్మాత సతీష్ కిలారు గురించి మాట్లాడుతూ, "ఆయన తొలి సినిమా నిర్మాతలా కాకుండా 50 సినిమాలు తీసిన అనుభవజ్ఞుడిలా పనిచేశారు. కొందరు నిర్మాతల మాదిరిగా టీ తాగి వెళ్లిపోకుండా, ప్రతిరోజూ సెట్‌లో మాతోనే గడిపారు. మాకు వెన్నంటే నిలిచారు," అని ప్రశంసించారు.

హీరోయిన్ జాన్వీ కపూర్‌పై మాట్లాడుతూ, "చంద్రుడిలో ముక్క జారి నా పక్కన పడినట్టుంది. జాన్వీని చూసి శ్రీదేవి గారు ఎక్కడున్నా గర్వపడతారు. ఆమెకు గొప్ప భవిష్యత్తు ఉంది. తన తల్లి కంటే పెద్ద హీరోయిన్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. చివరగా సినిమాలోని డైలాగ్‌ను గుర్తుచేస్తూ, "పెద్దిగాడు ఆట ఆడలేదు, పోరాడాడు. ఈ పెద్దిగాడి ఆత్మగౌరవాన్ని దుర్గమ్మ తల్లి సాక్షిగా మీరందరూ ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను" అని ముగించారు. అభిమానులందరూ జాగ్రత్తగా ఇళ్లకు వెళ్లాలని సూచించారు.

చరణ్ నటనకు కన్నీళ్లు వస్తాయి: దర్శకుడు బుచ్చిబాబు

ఈ కార్యక్రమంలో దర్శకుడు బుచ్చిబాబు సానా చేసిన భావోద్వేగ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సినిమా గురించి, తన ప్రయాణం గురించి ఆయన పంచుకున్న విషయాలు వేడుకకే హైలైట్‌గా నిలిచాయి.

ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ, "ఉప్పెన తర్వాత ఐదేళ్లకు ఈ సినిమా చేస్తున్నా. చాలా టెన్షన్‌గా, నెర్వస్‌గా ఉంది. చేతులు, కాళ్లు వణుకుతున్నాయి. 'పెద్ది' కేవలం కమర్షియల్ సినిమా కాదు. ఇది ఓ ఆటగాడి ఎమోషనల్ డ్రామా. ఆట ఒక మనిషికి గుర్తింపు, గౌరవం ఎలా తెచ్చిపెడుతుందో చెప్పే కథ. 'పెద్ది' అంటే అలలా ఎగసిపడిన వాడు కాదు, పడినా తిరిగి లేచిన మనిషి కథ" అని సినిమా ఆత్మను ఆవిష్కరించారు.

# చిత్తూరు రైల్వే స్టేషన్ ను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం..

## ఈస్ట్ కోస్టల్ పరిధిలోకి చిత్తూరు రైల్వే స్టేషన్ రావడం హర్షణీయం

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..**

**ప్రధాని మోడీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేసిన.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు.**

చిత్తూరు ,(కింగ్ )

జిల్లా కేంద్రంలోని చిత్తూరు రైల్వే స్టేషన్ ను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఈస్ట్ కోస్టల్ పరిధిలోకి చిత్తూరు రైల్వే స్టేషన్ రావడం హర్షణీయమన్నారు.

ఇందుకు సహకరించిన దేశ ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రులకు ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ కృతజ్ఞతలు తెలియజేశారు.







ఆంధ్రుల దశాబ్దాల కలకు సాకారం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి విశాఖ కేంద్రంగా 18వ రైల్వే జోన్ ఆవిర్భావించిఃది. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు రైల్వే స్టేషన్ ను సందర్శించారు.

రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, కేంద్ర ప్రభుత్వానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకోసం అహర్నిశలు శ్రమించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల చిరకాల కల విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాకారం అయ్యిందన్నారు. 2019 ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రకటన చేసినా, గత వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందనీ,. భూములు అప్పగించాలని కేంద్రం ఎన్ని సార్లు కోరినా పట్టించుకోలేదన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఏపీ సీఎం చంద్రబాబు చొరవతో విభజన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగడం, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తరపున విశాఖ రైల్వే జోనల్ కోసం తన వంతు కృషి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును రైల్వే అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.అలాగే తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ, తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా రైల్వే కూలీలు, రైల్వే సంఘాల నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చిత్తూరు ఎంపీకి వినతులు సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతానని తెలియజేశారు.

# జిల్లా అంతటా 2,21,359మంది లబ్ధిదారులకు రూ.96.77 కోట్లు పింఛన్లు పంపిణీ- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: ,(కింగ్ )



భీమవరం పట్టణం 16వ వార్డు అయ్యవారి వీధిలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను ఆపాయ్యతగా పలకరించి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు వస్తున్నాయా, ఆరోగ్యం ఎలా ఉంది, పిల్లలు ఏం చేస్తున్నారు, ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు అందుతున్నాయా, పింఛన్ అందిస్తున్న సమయంలో సిబ్బంది గౌరవప్రదంగా ఇస్తున్నారా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పర్వతవర్ధనమ్మ వృద్ధ మహిళ స్వయంగా తయారు చేసిన వడియాలును రుచి చూడమని జిల్లా కలెక్టర్ కు ప్రేమ పూర్వకంగా బహుకరించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీ.డి ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# సమగ్ర సమాచారంతో అర్జీలను పరిష్కరించాలి..

## పునరావృత అర్జీలకు జిల్లా అధికారులదే బాధ్యత..

## సమస్యను స్పష్టతతో శాశ్వత పరిష్కారం చూపండి..

## జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

ఎన్టీఆర్ జిల్లా ,(కింగ్ )



ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సమగ్ర సమాచారంతో, ఆర్జీదారుడి సంతృప్తే లక్ష్యంగా స్పష్టతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను అదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పేజీఆరఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్ర సమాచారంతో నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిబంధనలను పాటిస్తూ ఆర్జీదారుడు సంతృప్తే లక్ష్యంగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పునరావృతమయ్యే అర్జీలకు సంబంధిత జిల్లా స్థాయి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీకి సంబంధించి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కారం చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు లోపు అర్జీలను పరిష్కరించాల్సిందేనని, పరిష్కారం సంబంధిత అధికారులు పరిధిలో ఉండి కూడా పెండింగ్ ఉంటే చర్యలు తప్పవన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సి ఉందన్నారు. సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, వారి ఆకాంక్షను నెరవేర్చినప్పుడే అధికారుల పనితీరుకు అద్దంపట్టినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 167 అర్జీలు అందగా.. వీటిలో ఎంఎయూడి -36, రెవెన్యూ- 22, పంచాయతీరాజ్ - 21, పోలీస్ - 16, ఏపిఎస్‌డబ్ల్యుఆరఐఇఎస్ -7, హెల్త్ -7, పౌర సరఫరాలు-6, ఇరిగేషన్ -6, విద్య -5, డిఆర్‌డిఏ -4, టెక్నికల్ ఎడ్యుకేషన్ -3, హౌసింగ్-3, ఆర్‌డబ్ల్యుఎస్ -3, ఏపీఎసఆర్టీసీ-3 డ్వావా-2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ -2, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్-2, మహిళా మరియు శిశు సంక్షేమం-2, పశుసంవర్ధక శాఖ -2, సోషల్ వెల్ఫేర్-2, ఏపిసిపిడిసిల్ -2, క్రీడలు, ఆరఅండ్‌బి, ఉద్యానవనం, బ్యాంకు సంబంధిత, విభిన్న ప్రతిభావంతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, సహకార సంఘాలు, ఎండోమెంట్స్,ఎక్సైజ్, కార్మిక శాకలకు సంబంధించి ఒక్కొక్క ఆర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ర్యక్రమంలో డిఆర్‌వో ఎం లక్ష్మీనరసింహ, డిఆర్‌డిఎ పిడి ఎఎన్‌వి నాంచారరావు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో

## ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి .....

కొయ్యూరు ,(కింగ్ )

పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే నెలలో మొదటి తేదీనే పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నామని పాడేరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం పాడేరు మండలం డి గొందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం పరిశీలకులు ఎమ్మెల్సీ కావలి గ్రీష్మా ఈశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని పింఛన్ దారులకు పెన్షన్స్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా లిఈశ్వరి పెన్షన్ దారులతో మాట్లాడుతూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగుల నింపాలన్న దృఢ సంకల్పంతో ఆర్థిక భారం ఉన్నాసరే రూ. 4000 దగ్గర నుంచి 15 వేల వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పెన్షన్ల వలన పేదల జీవితాల్లో ఆర్థిక అసమానతుల తొలగేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా వారి కనీస అవసరాలను తీర్చుకునేందుకు పెన్షన్ సొమ్ము ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వారి నెలవారీ ఖర్చులకు వృద్ధులు వికలాంగులు వితంతువులు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు వారికి పౌష్టికాహారం కొనుగోలుకు ఈ పెన్షన్ సొమ్ము ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇది పేదల జీవన ప్రమాణాలు పెంపునకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతుందని చెప్పొచ్చని పేర్కొన్నారు. అందుకే పేదలు కూడా ఉన్నత వర్గాలతో సమానంగా జీవన ప్రమాణాలు ఉండాలన్న ఉద్దేశంతో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థిక భారం ఉన్నా సరే టెన్షన్ గా ఒకటో తేదీని పెన్షన్ అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ప్రధాని నరేంద్ర మోడీ ఆదివాసీల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇవి మాత్రమే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రత్యేక డీఎస్సీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలు కూడా పేదల జీవితాల్లో మార్పులు తీసుకొస్తున్నాయన్నారు. ప్రభుత్వం పేదల కోసం నిరంతరం ఆలోచన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి కూడా ప్రజలు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి బొర్ర విజయ రాణి, పాడేరు పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ, పాడేరు మండల పార్టీ అధ్యక్షులు రేగం కొండబాబు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గబ్బడి కుమారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లంగి సుబ్బలక్ష్మి, పాడేరు నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు లకే పార్వతమ్మ, బూత్ కమిటీ అధ్యక్షులు డిప్పల వెంకట కుమారి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకటి బొంజు బాబు సచివాలయ సిబ్బంది అధికారులు గ్రామస్తులు పాల్గ జీవన ప్రమాణాలు పెంపే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే నెలలో మొదటి తేదీనే పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నామని పాడేరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లిశ్రీమతి గిడ్డి ఈశ్వరి





పేర్కొన్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం పాడేరు మండలం డి గొందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం పరిశీలకులు ఎమ్మెల్సీ కావలి గ్రీష్మా గారు, ఈశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని పింఛన్ దారులకు పెన్షన్స్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా లిఈశ్వరి పెన్షన్ దారులతో మాట్లాడుతూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగుల నింపాలన్న దృఢ సంకల్పంతో ఆర్థిక భారం ఉన్నాసరే రూ. 4000 దగ్గర నుంచి 15 వేల వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పెన్షన్ల వలన పేదల జీవితాల్లో ఆర్థిక అసమానతుల తొలగేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా వారి కనీస అవసరాలను తీర్చుకునేందుకు పెన్షన్ సొమ్ము ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వారి నెలవారీ ఖర్చులకు వృద్ధులు వికలాంగులు వితంతువులు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు వారికి పౌష్టికాహారం కొనుగోలుకు ఈ పెన్షన్ సొమ్ము ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇది పేదల జీవన ప్రమాణాలు పెంపునకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతుందని చెప్పొచ్చని పేర్కొన్నారు. అందుకే పేదలు కూడా ఉన్నత వర్గాలతో సమానంగా జీవన ప్రమాణాలు ఉండాలన్న ఉద్దేశంతో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థిక భారం ఉన్నా సరే టెన్షన్ గా ఒకటో తేదీని పెన్షన్ అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివాసీల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇవి మాత్రమే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రత్యేక డీఎస్సీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలు కూడా పేదల జీవితాల్లో మార్పులు తీసుకొస్తున్నాయన్నారు. ప్రభుత్వం పేదల కోసం నిరంతరం ఆలోచన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి కూడా ప్రజలు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి బొర్ర విజయ రాణి, పాడేరు పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ, పాడేరు మండల పార్టీ అధ్యక్షులు రేగం కొండబాబు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గబ్బడి కుమారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లంగి సుబ్బలక్ష్మి, పాడేరు నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు లకే పార్వతమ్మ, బూత్ కమిటీ అధ్యక్షులు డిప్పల వెంకట కుమారి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకటి బొంజు బాబు సచివాలయ సిబ్బంది అధికారులు గ్రామస్తులు పాల్గొన్నార

# పాత బస్సులు తో ప్రజలు ఇక్కట్లు

కొయ్యూరు ,(కింగ్ )







అల్లూరి సీతారామరాజు జిల్లా లో కొయ్యూరు మండలం లో ప్రజా రవాణా వాహనం అయిన ఆర్ టి సి బస్ నడింపాలెం గ్రామం మీదుగా వెళ్లే మంప -పాడేరు బస్సు ఉదయం 6 గంటలకు నడింపాలెం మూడు రోడ్ల కూడలి లో ఆగిపోవటం జరిగింది. ప్రయాణికుల మాట్లాడుతూ అరకోర మరమత్తులు తో పాత బస్సులు ను ఉపయోగించడం వలన ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గాట్ రోడ్డు లో ఇటువంటి బస్సులు వేయటం వలన ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం ముచుకోస్తోందో అని ఆందోళన వ్యక్తం చేశారు .ఇప్పటి కైన ప్రభుత్వం వారు ఈ సమస్య ను బస్సు సౌకర్యాలను మెరుగుపరచాలనీ కోరారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీనే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి. ప్రసాద్

కొయ్యూరు,(కింగ్ )



కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల గడప వద్దకు వెళ్లి 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను పంపిణీ చేస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు.కొయ్యూరు మండలం ఆడాకుల గ్రామ పంచాయతీలో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరాములు, సీనియర్ టిడిపి నాయకులు ఉండ నాగేశ్వరరావు జోగారావు సత్తిబాబు దివానం రాముబాబు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ పింఛన్లను అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తోందన్నారు. పింఛన్ లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారి గడప వద్దకే సేవలను అందించడం ప్రభుత్వ ప్రజా సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు

## కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ

కొయ్యూరు ,(కింగ్ )

కొయ్యూరు వారపు సంతలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళల భద్రత, గంజాయి మరియు నాటు సారా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఈరోజు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ మరియు పోలీసు సిబ్బందితో కలిసి కొయ్యూరు వారపు సంతను సందర్శించి, సంతకు వచ్చిన మారుమూల గ్రామాల ప్రజలు, వ్యాపారులు, యువత మరియు మహిళలతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు గురించి విపులంగా వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

అదేవిధంగా ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు మరియు ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు మరియు పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు ఎవరికీ చెప్పరాదని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

మహిళలపై నేరాల నివారణ మరియు మహిళల భద్రతకు సంబంధించిన చట్టాల గురించి వివరించి, మహిళలు మరియు బాలికలు ఎలాంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

అలాగే గంజాయి వినియోగం, సాగు, నిల్వ, అక్రమ రవాణా మరియు విక్రయాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని తెలియజేశారు. గంజాయి వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, కుటుంబాలు మరియు సమాజంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి సంబంధిత కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను





కోరారు.

నాటు సారా తయారీ, రవాణా, విక్రయం మరియు వినియోగం వల్ల ఆరోగ్యానికి కలిగే హానికర ప్రభావాలను వివరించి, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. నాటు సారా తయారీ లేదా విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి చట్ట అమలుకు సహకరించాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ పోలీసు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు గారు మీడియాకు ఈ వివరాలను తెలియజేశారు.

# దగా డీఎస్సీ-కలెక్టరేట్ వరకు ర్యాలీ

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో





గాజువాక ,(కింగ్ )

కూటమి ప్రభుత్వం నిర్వహించిన దగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ గౌరవ మాజీ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా పరిషత్ జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు వెళ్లి అక్కడ నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి గారు

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## పెన్షన్లు పంపిణీ చేసిన డాక్టర్ కందుల నాగరాజు

## ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా

## సమస్యల పరిష్కారానికి హామీ

విశాఖపట్నం.,(కింగ్ )



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్, 32 వ వార్డు మాజీ కార్పొరేటర్, కె ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.

సోమవారం అల్లిపురం నేరెళ్ల కోనేరు ప్రాంతంలో పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సమర్థవంతమైన నాయకత్వం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుందని చెప్పారు.ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల క్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ముఖ్యంగా ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి కూడా సానుకూల స్పందన ఉందన్నారు.ఈ ప్రభుత్వం వల్ల ప్రజలకు కచ్చితంగా మంచే జరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీ పి. లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గంటాను కలిసిన విమ్స్ డైరక్టర్ మన్మథరావు

విశాఖపట్నం,,(కింగ్ )



విమ్స్ డైరక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి.మన్మథరావు సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ జనరల్ సర్జరీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా పని చేస్తున్న మన్మథరావును విమ్స్ డైరక్టర్ గా ఇటీవల ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. అనేక వైద్య సౌకర్యాలున్న విమ్స్ ను కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా గంటా సూచించారు. వైద్యానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం విమ్స్ కు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటుందన్నారు. శాలువా కప్పి మన్మథరావును సన్మానించారు.

# ఉత్తరాంధ్ర చిరకాల ఆకాంక్ష నెరవేరిందన్న పల్లా శ్రీనివాసరావు, దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద కూటమి నాయకులు సంబరాలు

విశాఖపట్నం,(కింగ్ )



దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభమైన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్ష సాకారమైన సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాల్లో పాల్గొన్నారు. బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైల్వే ఉద్యోగులు, ప్రయాణికులు సైతం ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల నాలుగు దశాబ్దాల కల నేడు సాకారమైందన్నారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధికి కొత్త అధ్యాయం ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగానే ఈ చారిత్రక ఘట్టం సాధ్యమైందని అన్నారు.యువతకు కొత్త అవకాశాలు రైల్వే జోన్ ఏర్పాటుతో స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పల్లా తెలిపారు. రైల్వే నియామకాలు, పరిపాలనా వ్యవహారాలు స్థానిక స్థాయిలో మరింత సులభతరం అవుతాయని చెప్పారు. ఉత్తరాంధ్ర యువత భవిష్యత్తుకు ఇది బలమైన పునాది అవుతుందని అభిప్రాయపడ్డారు.

పోర్టు ఆధారిత అభివృద్ధికి ఊతం

విశాఖపట్నం, గంగవరం పోర్టులతో రైల్వే అనుసంధానం మరింత బలోపేతం కావడం ద్వారా సరకు రవాణా సామర్థ్యం పెరుగుతుందని పల్లా పేర్కొన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు, వాణిజ్య కార్యకలాపాలకు ఇది విశేష ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రంగా మారనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, గాజువాక బీజేపీ కన్వీనర్ నరసింగరావు, కూటమి నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర. పుట్టినరోజు సందర్భంగా అన్నదానం.



సాలూరు ,(కింగ్ )

తమ అభిమాన నాయకుడు, మాజీ డిప్యూటీ సీఎం మరియు మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక. రాజన్నదొర గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు సాలూరు పట్టణంలోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి వద్ద బంగారమ్మ కాలనీ వాసులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు, వారి ఎటెండర్లకు మధ్యాహ్న భోజనాన్ని అందజేసి సేవా భావాన్ని చాటుకున్నారు. రాజన్నదొర గారి సేవా దృక్పథం, ప్రజల పట్ల ఆయన చూపుతున్న అభిమానం తమకు స్ఫూర్తిగా నిలుస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక ప్రజలు, అభిమానులు పాల్గొని పేషెంట్లు మరియు వారి కుటుంబ సభ్యులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం ఆసుపత్రి పరిసరాల్లో మానవతా సేవకు నిదర్శనంగా నిలిచి స్థానికుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో సరిపల్లి. రాంబాయి. కాగురు. లక్ష్మణ రావు. పట్నాల.శంకరరావు. వంగపండు. వంశీచరణ్. చందు. సాయి. బాలి. వెంకటేష్. పాలుగున్నారు.

# పేదల చెంతకే పెన్షన్ భరోసా: ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం,(కింగ్ )



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల" పంపిణీ కార్యక్రమం విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో జరిగింది. నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు గణబాబు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ సొమ్మును అందజేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గణబాబు నియోజకవర్గంలోని 91, 92 వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచే విస్తృతంగా పర్యటించారు. వృద్ధులు, వికలాంగులు, చేనేత, వితంతు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే పర్యటించిన ప్రాంతాల వివరాలు: 92వ వార్డు ఆర్.ఆర్. వెంకటాపురం, టైలర్స్ కాలనీ, బాపూజీ నగర్, శ్రీనుబాబు నగర్, రజక కాలనీ, శ్రీరామ్ నగర్.

91వ వార్డు ప్రశాంతి నగర్, నాయుడు క్వార్టర్స్, నేతాజీ స్ట్రీట్.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ

గతంలో పెన్షన్ల కోసం అవ్వాతాతలు, వికలాంగులు ఎండలో క్యూ లైన్లలో నిలబడి, కార్యాలయాల చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి, లబ్ధిదారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ప్రతి నెల ఒకటో తేదీనే అధికారులతో పాటు ప్రజాప్రతినిధులం కూడా భాగస్వామ్యమై నేరుగా ఇంటికే పెన్షన్ చేరవేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని, పేద ప్రజల ముఖాల్లో ఆనందం చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.తమ ఇంటి గుమ్మం వద్దకే వచ్చి, ఎంతో ఆప్యాయంగా పలకరించి పెన్షన్ డబ్బులు చేతిలో పెట్టడంపై స్థానిక వృద్ధులు, మహిళలు ఎమ్మెల్యే గణబాబు కి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, ఎపిడి చిరంజీవి, ఎ ఎమ్ హెచ్ ఓ , వార్డు నాయకులు దాడి రమేష్ నాయుడు, కంపర ఆనంద్, నరవ అనూష, సత్తిరాజు, మంగ లక్ష్మీ, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పండుగలో పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి.

సాలూరు,(కింగ్ )






పాచిపెంట మండలం. మోసురు గ్రామ సచివాలయంలో గంగన్నదొర కొనవలస గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పండుగ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న మంత్రికి స్థానిక మహిళలు హారతులు పట్టి, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ.బి వి జె పాత్రో. అధికారులు. ఏఎంసీ చైర్మన్ ముఖి. సూర్యనారాయణ. పాచిపెంట మండల టీడీపీ అధ్యక్షులు గూడెపు యుగంధర్. సాలూరు రూరల్ టీడీపీ అధ్యక్షులు.ఆమదాల. పరమే శ్వరరావు. మండల యూత్ అధ్యక్షులు చల్ల కనకారావు. మాజీ కోపరేటివ్ అధ్యక్షులు. ఎక్కుడు శివ.టీడీపీ సీనియర్ కార్యకర్తలు. సాంబ. గంట భాస్కర్ రావు. బ్రమ్మన్న మరియు సచివాలయం సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినోత్సవం సందర్భంగా గుప్తేశ్వరంలో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రత్యేక పూజలు.

సాలూరు,(కింగ్ )







ఒడిశా రాష్ట్రం,కొరాపుట్ జిల్లాలోని గుప్తేశ్వర క్షేత్రంలో మాజీ డిప్యూటీ సీఎం,మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక.రాజన్నదొర తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో శివలింగానికి పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సామాన్య భక్తుని వలె క్యూలో నిల్చొని ఇతర భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జన్మదినోత్సవం వేళ కోరాపుట్ లో ఉండే జగన్నాథ్ ఆలయం. జైపూర్ లోని శ్రీఅభయాంజనేయ స్వామి వారిని దైవదర్శనం చేసుకుని ప్రజలు అందరూ సుఖశాంతులు, ప్రాంత అభివృద్ధి కోసం అయన ప్రార్థించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర గారి భక్తి, నిరాడంబరత అక్కడి భక్తులను ఆకట్టుకుంది. అయన వెంట పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి రోజు 90.2 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

## జిల్లా కలెక్టర్ నిషాంతి. టి

పాడేరు ,(కింగ్ )

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శత శాతం పంపిణీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నిషాంతి. టి ఆదేశించారు. సోమవారం ఉదయం ఆమె పాడేరు మండలం, పాడేరు పంచాయతీ పాడేరు పాత బస్టాండ్ వీధిలో జిల్లా అధికారులతో కలిసి చీపురుపల్లి దేవుడమ్మ, పాకల వెంకటలక్ష్మి, గుదేటి త్రిమూర్తులకు పెన్షన్లను అంద జేశారు. జిల్లాలో మొత్తం 73, 549 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా, ఈ రోజు మొదటిరోజు 90.2 శాతం అందించడం జరిగిందన్నారు. జిల్లా లో కొన్నిచోట్ల సిగ్నల్ సమస్యలను అధిగమించుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక టవర్స్ ఏర్పాట్లు చేశామని, పింఛన్ల పంపిణీలో అల్లూరి సీతారామరాజు జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసి పంపిణీని వేగవంతం చేయాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, మరల మని, పిడి డిఆర్ఏ మురళి, ఇతర ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అరకులోయ ప్రభుత్వ మహిళా కళాశాలకు పూర్తి స్థాయి ప్రిన్సిపాల్

అరకులోయ,(కింగ్ )

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె. కుసుమకుమారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్నేళ్లుగా కళాశాలలో పూర్తి స్థాయి ప్రిన్సిపాల్ లేకపోవడంతో పరిపాలన తాత్కాలిక ఏర్పాట్లతో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డాక్టర్ కె. కుసుమకుమారిని పూర్తి స్థాయి ప్రిన్సిపాల్‌గా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కళాశాల అభివృద్ధి, విద్యార్థినుల విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల మెరుగుదల కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది నూతన ప్రిన్సిపాల్‌కు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



పూర్తి స్థాయి ప్రిన్సిపాల్ నియామకంతో కళాశాల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు విద్యా కార్యక్రమాలు వేగవంతమవుతాయని అధ్యాపకులు, విద్యార్థినులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అరకులోయలో భారత్ గ్యాస్ అందక వినియోగదారులు ఇక్కట్లు

అరకులోయ ,(కింగ్ )

అరకులోయలో భారత్ గ్యాస్ వినియోగదారులకు ఇక్కట్లు, మండలంలో గ్యాస్ అందక భారత్ గ్యాస్ వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అరకులోయలో ఇండెన్ గ్యాస్ బుక్ ఉన్నవారు ఎటువంటి ఇబంది లేకుండా ఇండెన్ గ్యాస్ గోదాముకి వెళ్లి గ్యాస్ తీసుకుంటున్నారు. భారత్ గ్యాస్ అరకు లోయలో గోదాము లేకపోవడంతో భారత్ గ్యాస్ వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అరకు లోయలు భారత్ గ్యాస్ తీసుకోవాలి అంటే విజయనగరం జిల్లాకు చెందిన శ్రీ లక్ష్మీ ప్రసన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ, మాడుగుల చెందిన శ్రీ సీతారామ గ్యాస్ ఏజెన్సీ వాహనాలు సరఫరా చేస్తుండేది ఈ వాహనాలు వెయ్యి మంది ఉంటే 300 బండలతో సరిపెట్టేసి చేతులు దులువు కొని వెళ్ళిపోతున్నారు. ప్రధానంగా అరకులోయ మండలంలో గ్యాస్ వినియోగదారులంతా మాడుగుల శ్రీ సీతారామ గ్యాస్ ఏజెన్సీ నుంచి గ్యాస్ పొందేవారు వారంలో మూడు రోజులు వచ్చి గ్యాస్ బుక్ ఉన్నవారికి సరఫరా చేసేసి వెళ్లిపోయేవారు. కొన్ని కారణాలతో మాడుగుల గ్యాస్ అంతరాయం కలగడంతో, ఇన్చార్జిగా పాడేరు భారత్ గ్యాస్ ఏజెన్సీ వారు అరకులోయ వినియోగదారులకు గ్యాస్ అందిస్తున్నారు. కానీ ఈ గ్యాస్ అరకొరగా అందించడంతో వినియోగదారులు గ్యాస్ పొందలేకపోతున్నారు. గ్యాస్ వాహనం ఏ రోజు వస్తుందో ఎరోజు రావడం లేదు సరైన సమాచారం అందించిన వాళ్ళు లేక చాలామంది వేకువ జాము మూడు గంటలు ప్రాంతంలో తర్వాత అరకులోయ మండల తహాశీల్దారు కార్యాలయంలో పాడేరు గ్యాస్ వాహనం కోసం నిద్ర హారాలు లేక, పనులన్నీ వదిలి పెట్టి ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని గ్యాస్ వినియోగదారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ గ్యాస్ వ్యాను చిన్న వాహనం తో వంద నుంచి 150 గ్యాస్ బండలు తీసుకువచ్చి ఆరా కొరగా తీసుకువచ్చి అందించి వెళ్ళిపోతున్నారు. ఏ రోజు ఎక్కడకు గ్యాస్ అందిస్తారో తెలియక వినియోగదారులు అటు జైపూర్ జంక్షన్ లో ఎదురు చూడాలో, లేక మండల తాహాశీ ల్దార్ కర్యాలయంలో ఎదురు చూడాలో తెలియక తికమకపడే పరిస్థితులు ఎదురయ్యాయి. ఏది ఏమైనా పాడేరు గ్యాస్ ఏజెన్సీ వారు అరకులోయ భారత్ గ్యాస్ వినియోగదారులకు పూర్తిస్థాయిలో గ్యాస్ అందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి దీనిపై కొంతమంది విలేకరులు జిల్లా స్థాయి అధికారులు వద్దకు తీసుకువెళ్లిన, మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో గ్యాస్ అందలేని పరిస్థితి ఏర్పడుతున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ జిల్లా పౌరసరాఫర అధికారులు చర్చలు జరిపి భారత్ గ్యాస్ వినియోగదారులకు ప్రతి ఒక్కరుకి గ్యాస్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అరకులోయ భారత గ్యాస్ వినియోగదారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. బ్లాక్ మార్కెట్లోకి కొన్ని గ్యాస్ బండలు వెళ్తున్నాయి ఈ గ్యాస్ 2000 నుంచి 2,500 వరకు ధర పలుకుతుంది కొంతమంది గ్యాస్ వినియోగదారులు బుక్ చేసుకుని సకాలంలో అందక పోతే డెలివరీ చూపించేస్తున్న మెస్సేజ్లు, లబ్ధిదారుడికి మాత్రం అందటం లేదు ఇవి ఎవరు సప్లై చేస్తున్నారో పూర్తి సమాచారం ఎవరికి తెలియటం లేదు. గ్యాస్ వినియోగదారుడు అత్యవసరం కొరకు బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేసుకుని వినియోగించే పరిస్థితులు కూడా ఇక్కడే ఉన్నాయి దీనిపై కూడా పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి పాడేరు నుంచి వెళ్తున్నాయా ఎస్.కోట నుంచి వెళు _న్నాయా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత గ్యాస్ వినియోగదారులు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




# నేడు అంభేరుపురంలో జనసేన ఇంచార్జి పీవీఎస్ఎన్ రాజు పర్యటన

చోడవరం ,(కింగ్ )

జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పీవీఎస్ఎన్ రాజు మంగళవారం చోడవరం మండలం అంభేరుపురం గ్రామంలో పర్యటించనున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు పీలా మహేష్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, జనసైనికులు ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పథకం కూలీలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడి సేవలపై ఆరా తీయనున్నారు. అలాగే ఓ జనసైనికుడి తండ్రిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. తదుపరి గ్రామ యువతతో సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకునే కార్యక్రమం చేపట్టనున్నారు. అనంతరం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పర్యటన ఏర్పాట్లను జనసేన నాయకులు దాడి వెంకట అప్పారావు, దాడి శేఖర్ తదితరులు పర్యవేక్షిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గ్రామంలో పర్యటన విజయవంతం చేసేందుకు జనసైనికులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.



# కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసింది

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకట్

అనకాపల్లి, ,(కింగ్ )

మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్ తెలిపారు. అనకాపల్లి రింగ్‌రోడ్డులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయం నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభమై, నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని చెప్పారు. మెగా డీఎస్సీ హామీ అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, సమన్వయకర్తలు మలసాల భరత్‌కుమార్, కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్ గణేష్, కంబాల జోగులు, అన్నంరెడ్డి అదీప్‌రాజు హాజరవుతారని తెలిపారు.

పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, విద్యార్థులు, నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుల్లేటి వెంకటేష్ కోరారు.




# ఎన్.టీ.ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

శ్రీకాకుళం/ ఎల్.ఎన్. పేట,(కింగ్ )


శ్రీకాకుళం జిల్లా ఎల్.ఎన్. పేట. ప్రతిష్టత్మకమైన హామీలలో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్



పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్. పేట మండలం తాయిమాంబపురం (గార్లపాడు) గ్రామంలో ఎన్.టీ.ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏ.దారకొండ పంచాయతీ సమస్యల పరిష్కారానికి ఎంపీటీసీ బుజ్జిబాబు వినతి

## గ్రీవెన్స్‌లో ఎంపీడీవోకు వినతిపత్రం



జి.కె.వీధి, ,(కింగ్ )

జీకేవీధి మండలం ఏ.దారకొండ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎంపీటీసీ బుజ్జిబాబు స్పందించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ బుజ్జిబాబు మాట్లాడుతూ, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గాలికొండ పంచాయతీ సప్పర్ల నుంచి దుర్గం వరకు, అలాగే ఏ.దారకొండ నుంచి గొల్లపల్లి వరకు మంజూరైన రోడ్డు పనులు గత ఏడు సంవత్సరాలుగా పూర్తికాకుండా నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పనులు ఆలస్యమవుతుండటంతో గర్భిణీ స్త్రీలు, అనారోగ్యంతో ఉన్న రోగులు, గ్రామస్తులు తీవ్ర రాకపోకల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అదేవిధంగా వంచుల పంచాయతీ నడిమివీధి, ఏ.దారకొండ పంచాయతీల మధ్య నిర్మించాల్సిన బ్రిడ్జికి సంబంధించిన టెండర్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గొల్లపల్లి, తడకపల్లి, పెబ్బెంపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యావసర సరుకులు, వైద్య సేవల కోసం బయటకు రావాలంటే కాలువ దాటాల్సి వస్తోందని, బ్రిడ్జి లేకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయడంతో పాటు బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ బుజ్జిబాబు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముర్ల చంటిబాబు, పెద్దబ్బాయి మరియు పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గవిరెడ్డి జన్మదిన వేడుకలు

అనకాపల్లి చీడికాడ ,(కింగ్ )



మాడుగుల నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు గవిరెడ్డి రామానాయుడు జన్మదిన వేడుకలు తన సొంత గ్రామమైన అప్పలరాజు పురం గ్రామం లో అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 యూనిట్స్ బ్లడ్ డొనేట్ చేశారు. అలాగే మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి చేతుల మీదగా కేక్ కట్టింగ్ చేసారు. అనంతరం భోజన ఏర్పాట్లు చేసి ప్రతీ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో జి కొత్త పల్లి తాజా మాజీ సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ, భీమరాజు, ఎంపీటీసీ పైల ముత్యాల నాయుడు, బేళ్ళ కోటి, తో పాటు మండలంలోని టిడిపి ముఖ్య నేతలు,కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు యువత పాల్గొన్నారు

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 84 వ జయంతి వేడుకలు

**-అనాథ పిల్లలకు, యాచకులకు అన్నదానం కార్యక్రమం**

**సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం**


ఎమ్మిగనూరు ,(కింగ్ )




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 'సాహసవే శ్వేతగా' జీవించిన లెజెండరీ నటుడు సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ గారి 84వ జయంతి వేడుకలు ఎమ్మిగనూరు కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు వహాబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఆదివారం హెచ్.పి గ్యాస్ గోడాన్ వద్ద గల పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ అనాథ ఆశ్రమంలో కృష్ణ గారి జయంతిని పురస్కరించుకొని పిల్లల నడుమ కేక్ కట్ చేసి అనాథ పిల్లలకు స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం అన్నదానం చేపట్టారు. రోడ్డు సైడ్ ఉండే యాచకులకు ఆహార పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వహాబ్ మాట్లాడుతూ..సినిమా ఇండస్ట్రీలో కొత్త కొత్త టెక్నాలజీ, కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చారంటే అది కేవలం సూపర్ స్టార్ కృష్ణ గారేనని గుర్తు చేశారు. హాలీవుడ్ రేంజ్ జేమ్స్ బాండ్, కౌబాయ్ లాంటి యాక్షన్ సినిమాలను తెలుగు ప్రేక్షకులకి పరిచయం చేసిన హీరో కృష్ణ గారన్నారు. కార్యక్రమంలో ఎర్రకోటఅరుణ్, వెంకటేష్, శ్రీనివాసులు, అనాథ ఆశ్రమ నిర్వాహకులు నరసన్న, ప్రతిభభారతి, రిషి, సాత్విక్, దేవరాజు లు పాల్గొన్నారు.

# అను నిత్యం...! ఆధ్యాత్మికం...!!

## అక్కడ రోజూ సత్సంగం..!!!



మాడుగుల ,(కింగ్ )

అదొక ఆధ్యాత్మిక గ్రామం.నిత్యం భగవన్నామ స్మరణే అక్కడ వినిపిస్తోంది.ఏ ఒక్కరి నోట విన్నా భగవత్ ధ్యాసే.ప్రతి రోజూ భగవత్ సంకల్పంలోనే నివాసితులు లీనమవుతారు.ముదు ముసలి నుంచి యువత ఆపై నడి వయస్కులు దాకా అంతా సత్సంగం లో ఆసీనులు కావడం ఆసక్తి గొలుపుతోంది.అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కస్పాజగన్నాధపురం ఇందుకు నిలయంగా మారింది.ఈ గ్రామం లో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి,శివాలయం, మోదకొండమ్మ,దుర్గాలమ్మ,పరిదేశమ్మ,నూకాంబిక,సంతోషిమాత, గంగాలమ్మ ,కుసుమ హరినాథ్,మహాలక్ష్మమ్మ,ఆంజనేయ స్వామి తదితర ఆలయాలు కొలువు దీరిఉన్నాయి.ప్రతి దినమూ భక్తులు ఆరోజు కు చెందిన దేవాలయం చెంతకు చేరుకుంటారు.ఆ దైవానికి సంబంధించిన గీతాలాపనతో భజన సేవ చేస్తుంటారు.దాతలు సహకారం సైతం మెండుగా కనిపిస్తోంది.భక్తులకు అల్పాహారం ను ఏర్పాటు చేస్తున్నారు.సగటున రోజూ డెబ్బై నుంచి వంద మంది వరకు భక్తులు సత్సంగం లో మమేకమవుతూ ఉంటారు.జన్మదినం, వివాహ వార్షికోత్సవాలు పేరుతో దాతలు ఇక్కడ ఈ దాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.శ్రీ సంతోషిమాత ఆలయం లో అయితే నిత్యాన్నదానం కొనసాగుతోంది.ఇక్కడ శుక్రవారం నాడు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.చెంతనే ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం కూడా విశేష పూజలకు ఆలవాలమైంది.శనివారం రోజున ఇక్కడ బైఠో భజన ఉంటుంది.ఆరోజు మధ్యాహ్నం అన్నసమారాధనను కూడా ఏర్పాటు చేస్తారు.రాత్రికి వచ్చే భక్తులకు చద్ది సదుపాయం ఉంటుంది.ఇక్కడ ప్రతి ఏటా స్వామి వారి కళ్యాణ వార్షికోత్సవం మిన్నంటుతోంది.అదే రోజు గ్రామం లో రామాలయం లోనూ సత్సంగం వైభవోపేతంగా నిర్వహిస్తారు.గ్రామ దేవతలకు సంబంధించిన గుడుల్లో కూడా బైఠోభజన చేస్తుండడం విశేషం.ఆదివారం మోదమ్మకు, సోమవారం నాడు శివపార్వతులు, సీతారాములను ధ్యానిస్తారు.మంగళవారం వీర,బాలాంజనేయులను స్మరిస్తారు.బుధవారం గణపతిని , గురువారం నూకాంబిక, ముత్యాలమ్మ,భూలోకమ్మ, మహాలక్ష్మమ్మ,పరిదేశమ్మ, శుక్రవారం దుర్గాలమ్మలను ఆరాధిస్తారు.శనివారం నాడు రామాలయం, శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయాల్లో భజనలు కొనసాగుతున్నాయి.గుడులు వారీగా కొంత మంది యువకులు స్వచ్ఛందంగా పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటున్నారు.ఇలా నిత్యం జరిగే దైవారాధనలో గ్రామం ఆధ్యాత్మిక చింతన తో పులకించుపోతోంది.ప్రతి ఏకాదశి నాడు గ్రామం 'రామనామ' జపాన్ని ఆచరించే సనాతన ధర్మం కొనసాగుతోంది.ఆ పర్వదినాన ఇక్కడ రామాలయంలో అర్థ ఏకాహం నిర్వహిస్తారు.ఇదే గ్రామం లో గతంలో సప్తసప్తాహాన్ని నిర్వహించడం గమనార్హం.108 రోజులు పాటు ఏకధాటిగా నిర్విఘ్నంగా ఈ సేవ కొనసాగింది.పరిసర జిల్లాల నుంచి సైతం సేవకులు వందలాదిగా తరలివచ్చారు.ఆ వేడుకలో లీనమయ్యారు.ఏకాహం అనుభూతిని పొందేందుకు పరితపించారు.

**ఆమె గాత్రం..గానామృతం.!**

విశిష్ట గాయని సాలాపు కాసులమ్మ స్వగ్రామం కె.జె పురమే.గాన కోకిలగా పేరొందిన ఈమె గాత్రం నయనానందం.ఈమె కుసుమ హరినాథ్ భక్తురాలు.ఈమె గొంతు నుంచి జాలువారిన గీతాలు నేటికీ సజీవంగా మిగిలి ఉన్నాయి.ఆమె శిష్యులు ఇప్పటికీ అదే స్టైల్ ను కొనసాగిస్తున్నారు.మాడుగుల శాసనసభ్యులు గా పనిచేసిన కరణం ధర్మ శ్రీ భజన కాసులమ్మ కు స్వయానా మేనల్లుడు.ఈయన కూడా అప్పుడప్పుడు తన గాత్రంతో మేనత్తను మైమరిపించే ప్రయత్నం చేస్తారు.పప్పల రమణమూర్తి ( దాసు) జయదేవ్ లూ భజన కళాకారులే.భజన సేవకులు ఆడారి అప్పలనర్సమ్మ ( బెల్లాల),పరిమి సర్వలక్ష్మి,ఆడారి జగ్గారావు ( అటారి)సాలాపు జగన్నాథరావు,భూపతి తాత బాబు లు వీరంతా కాసులమ్మ కు సమకాలికులే. ఇప్పటికీ ఆమె స్వర శైలిని అనుసరిస్తున్నారు.ఆడారి జగ్గారావైతే(అటారి) విభిన్న ప్రతిభా వంతుడు.ఈతను ఓ వైపు గాయకుడిగా ను, ఇంకోవైపు హార్మోనిస్టుగా మన్ననలందుకుంటున్నారు.వృద్ధాప్యాన్ని సైతం ఎదురొడ్డుతున్నారు.హుషారుగా హార్మోనియం వాయిస్తూ తోటి కళాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు.

**అంతిమంలోనూ మార్పులొస్తున్నాయి !**

అంతిమం లోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.ఇప్పటివరకు చనిపోయిన సందర్భాల్లో పెద కర్మ నాడు భగవద్గీత పారాయణం నిర్వహిస్తుండడం మనకు తెలుసు.ఈ గ్రామం లో దానికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం సత్సంగం ఆ స్థానం లోకి చేరింది.పీలా సత్యనారాయణ ( పాల సంఘం వేతన కార్యదర్శి)ఆడారి సన్యాసి రావు ( ఫలహారశాల),బుర్ర కథలు వెంకట్రావు,పిల్లా రాము,బొడ్డేడ అప్పారావు,బొడ్డేడ కోటి (గురుస్వామి )ఆడారి జగ్గారావు( ఎంఎల్ఏ ) గాయకులు గా రాణిస్తున్నారు. డోలక్ కళాకారుడిగా రాణిస్తున్న మద్దాల కృష్ణ పుట్టుకతోనే అంధుడు.నేత్రాలు కనిపించవు.అయినా ఎక్కడా వెరవడు.లయకు తగ్గ దరువు కొడుతూ తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడు.భజన సేవకు సంపూర్ణతను తీసుకొస్తున్నాడు.

## ఎమ్మిగనూరు పశువుల మార్కెట్ సమస్యలపై తక్షణ చర్యలు అవసరం: ఎమ్మెల్యే బి.వి

ఎమ్మిగనూరు,(కింగ్ )




ఎమ్మిగనూరు పశువుల మార్కెట్‌లో పారిశుధ్య లోపం, కనీస సౌకర్యాల కొరత, రైతులు మరియు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

మార్కెట్‌లో పశువులకు సరిపడా నీటి వసతి లేకపోవడం, అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం, చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసనలు వ్యాపిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీనివల్ల రైతులు, వ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వ్యాపారులు ఎమ్మిగనూరు పశువుల మార్కెట్‌కు వస్తున్న నేపథ్యంలో, మార్కెట్ అభివృద్ధి అత్యంత అవసరమని అన్నారు.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అలాగే పశువులకు తాగునీరు, నీడ, విశ్రాంతి కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రైతులు మరియు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎమ్మిగనూరు పశువుల మార్కెట్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బి.వి. స్పష్టం చేశారు. రైతులు, పశుపాలకులు, వ్యాపారుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన . శ్రీ జె. బాబు ప్రసాద్.

క్రైమ్ కర్నూలు జిల్లా. ,(కింగ్ )




ఎస్పీ గారికి క్యాంపు కార్యాలయంలో కర్నూల్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ... అడిషనల్ ఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్

కర్నూలు డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ జె. బాబు ప్రసాద్ గారు ఇటీవల అదనపు ఎస్పీ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కర్నూల్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ...

అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన శ్రీ జె. బాబు ప్రసాద్ గారికి అభినందనలు తెలియజేశారు.

భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖలో ఆయన సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు,(కింగ్ )

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎమ్మిగనూరు పట్టణంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అట్టహాసంగా ఆదివారం నిర్వహించబడ్డాయి.



ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మిగనూరు ఎంజీ పెట్రోల్



బంక్ సర్కిల్ వద్ద భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్ రెడ్డి అందరి అభినందనలు, శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రాజీవ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు తమ అభినందనలు తెలిపారు. అలాగే ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సోదరుడు యువనేత ఎర్రకోట పవన్ కళ్యాణ్ రెడ్డి పాల్గొని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లను పరామర్శించిన పవన్ కళ్యాణ్ రెడ్డి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. రాజీవ్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్, కె.ఆర్. నటరాజ్, సప్పోగు ప్రభాకర్ ఎమ్మిగనూరు పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజీవ్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

# జూన్ 5 న సిరాల దొడ్డి లో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## -- కరపత్రములను విడుదల చేసిన ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్ నాయకులు

ఎమ్మిగనూరు.,(కింగ్ )

జూన్ 5 న ఉదయం 10 గంటలకు ఎమ్మిగనూరు మండలం, సిరాల దొడ్డి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి నిలువెత్తు విగ్రహం ఆవిష్కరణ చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు అరెకంటి భాస్కర్, కెవిపిఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు సప్పోగు తిమ్మన్న తెలిపారు. ఆది వారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రంలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం పూర్తిగా ఎమ్మిగనూరు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి భాగస్వాములైన కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఎరుకల హక్కుల పోరాట సమితి, దళిత రచయితల సంఘం (దరసం), ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి), మాల దాసరి హక్కుల పోరాట సమితి ల ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. ఈ కార్య క్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు దళిత ప్రజా సంఘాల నుండి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సప్పోగు దేవసహాయం, ఏఐ సిసి రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల



ఆల్ ఫ్రెడ్ రాజు,కె విపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.డి.ఆనంద్ బాబు, మహాజన సోషలిస్టు పార్టీ (యం.యస్.పి.) జిల్లా అధ్యక్షులు యస్.సుభాష్ చంద్ర మాదిగ, డా.బి.ఆర్ . అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదె న్న, బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.ఎర్రకోట సంకుల మహాలింగప్ప బుడగ జంగం, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షులు మాల మధు బాబు పలువురు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నలుమూలల నుండి దళిత గిరిజనులు, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి.బెళగల్ రాజు, కె.వి.పి.యస్.నాయకులు సూమాల అంతోని, కోటేకల్ చిన్నప్ప, కలుగొట్ల మాల రాజా రమేష్, గుడికల్ మాల ఆనంద్, మాచాపురం మాల గంగన్న, దళిత చర్మ కారుల సంఘం నాయకులు సుమాల రాజు,వెంకటాపురం గుంటేప్ప తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఖ. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ...

కర్నూలు,(కింగ్ )

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ) సూపరింటెండెంట్ డాక్టర్ ఖ. వెంకటేశ్వర్లు గారు ఆసుపత్రిలోని ఓ.పి విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను, రికార్డులను స్వయంగా పరిశీలించారు.



ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను కేసు షీట్స్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని, అలాగే స్టాఫ్ నర్సులు తప్పనిసరిగా పేషెంట్ ఫీడ్‌బ్యాక్ ఫామ్‌లను పూర్తి చేయించాలని సూపరింటెండెంట్ ఆదేశించారు. వైద్య సేవల నాణ్యతను పెంచేందుకు ఈ రికార్డులు ఎంతో కీలకమని, ఇందులో ఎలాంటి అలసత్వం వహించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

తనిఖీల్లో శానిటేషన్ కలర్ (జశీశ్రీశీబతీ) కవర్ల అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, నిబంధనల ప్రకారం బయో-మెడికల్ వ్యర్థాల విభజనకు నిర్దేశిత కలర్ కవర్లను తక్షణమే అందుబాటులో ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వీడి, ఆసుపత్రి పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గారితో పాటు =.వీ.ా డాక్టర్ వెంకట రమణ గారు, డిప్యూటీ కలెక్టర్/అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం గారు,డిప్యూటీ జూ=మీా డాక్టర్ పద్మజ గారు, అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ వీ.ఎ కిరణ్ కుమార్ గారు, నర్సింగ్ సూపరింటెండెంట్స్ మరియు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ విజయోత్సవాల పేరుతో ఆస్తుల ధ్వంసం...

## సీసీ కెమెరాల ఆధారంగా 18 మంది గుర్తింపు, అరెస్టు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం సహించం : కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్.



కర్నూలు ,(కింగ్ )

కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కోర్టు వరకు నడిరోడ్డుపై తీసుకెళ్లిన పోలీసులు

ఐపీఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు విజయం సాధించిన నేపథ్యంలో నిర్వహించిన విజయోత్సవాల సందర్భంగా కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులతో పాటు బస్సుల అద్దాలు ధ్వంసం చేసి నష్టం కలిగించిన ఘటనపై కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజీలు, సోషల్ మీడియా వీడియోలు మరియు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించి ఘటనలో పాల్గొన్న 18 మంది వ్యక్తులను గుర్తించి అరెస్టు చేశారు. కోర్టుకు తరలించారు. ప్రజా ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేట్ ఆస్తుల ధ్వంసానికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు. విజయోత్సవాలు, పండుగలు, ఇతర వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు జన్మదిన వేడుకలు

కర్నూలు ,(కింగ్ )

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు 47వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..తన సొంత గ్రామం పంచలింగాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు కేక్ కట్ చేశారు..అనంతరం రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం, పలువురు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ కేకులు కట్ చేశారు.. తన పుట్టినరోజును పురస్కరించుకుని ఎంపీ అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తన పుట్టినరోజు రోజు వేడుకలు జరిపిన వారితో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, జాతీయ బీ.సీ సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్,





జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

....ఎంపీ బస్తిపాటి నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు

ఎంపీ బస్తిపాటి నాగరాజుకు పలువురు ప్రజాప్రతినిధులు ఫోన్లో, సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు, మంత్రులు నారా లోకేష్, టీ.జి భరత్ లతో పాటు పలువురు ఎంపీలు, జిల్లాకు చెందిన ఎం.ఎల్.ఏ.లు , నాయకులు ఎంపీ నాగరాజుకు బర్త్డే విషెస్ తెలియజేశారు...

“This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.”